# అమ్మపుట్టిల్లు

బొమ్మకంటి సత్యనారాయణ మూర్తి

చేతులు వెనక్కి పెట్టుకుని స్ట్రాప్ లాగి హుక్ పెట్టాను. బ్రా ఎందుకో బిగుతయినట్టు అన్పించింది.

ఎప్పుడూ ఇంతే నాకు ఒకటి వొదులయితే మరొకటి బిగుతవుతుంది. బ్రా తీసుకునేప్పుడు కరెక్టు సైజు చూసి సరిగ్గా సరిపోయేదే తీసుకోండి అని పత్రికల్లోనూ అక్కడా రాస్తుంటారు. ఎలా చూసి తీసుకున్నా అంతే.

బిగుతయితే ఏదో పట్టేసిన ఫీలింగ్. చాలా అసౌకర్యంగా ఉంటుంది.

వదులయితే భుజాలమీది షోల్డర్ స్ట్రాప్ కిందికి జారిపోవడం, వెనకాల పట్టీ జాకెట్ కిందికి వచ్చేసిందేమోనని అస్తమానూ చూసుకోవల్సిరావడం... ఇదంతా ఒకటే ఇబ్బంది.

బ్యూటీ క్లినిక్‌కు వెళ్ళి వాళ్ళముందు టాప్‌లెస్‌గా నిలబడి సైజులు చూపించుకోవడమంటే చచ్చేంత సిగ్గు!

మా వీధి చివరలో ఒకావిడ టైలరింగ్ నేర్పిస్తోందంటే రెండు నెలలపాటు క్లాసులకి ఎటెండై జాకెట్లు కుట్టడం వరకూ నేర్చుకుని మానేశాను. ఆ పరిజ్ఞానంతో సైజు ఇదని నాకు నేనే నిర్ణయించుకుని తీసుకోవడం, ఆనకవి టైటో లూజో అవ్వడం! జాకెట్టు హుక్స్ పెట్టుకుని అద్దం ముందు నిలబడి చూసుకున్నాను.

నేను వాకే ముద్దొచ్చేను. అంతలో "లక్ష్మీ" అని అరిచింది అత్తయ్య ముందు గదిలోంచి.

"వస్తున్నా" అన్నాన్నేను.

చీర కట్టుకుని కుచ్చిళ్ళు సర్దుకుంటుండగా అత్తయ్య తనే లోపలి కొచ్చేసింది. "ఇంకా ఎంత సేపూ లోపల?" అంటూ.

"అయిపోయిందత్తయ్యా" అన్నాన్నేను కుచ్చెళ్ళు బొడ్లో దోపుకుంటూ.

"ఏమిటో కుచ్చిళ్ళు పెట్టుకోవడం ఉండు" అంటూ తనే మళ్ళీ కుచ్చిళ్ళు పోసి దోపి సరి చేసింది అత్తయ్య. అత్తయ్య చెయ్యి అక్కడ తాకుతుంటే ఏదో చక్కిలిగింతగా ఉంటుంది. పచ్చని పాదాలమీదుగా జీరాడాయి ఆకుపచ్చని షిఫాన్ చీర కుచ్చెళ్ళు.

పైట వేసుకుని జాకెట్ కి పిన్నెట్టి బిగించేసుకోవడం నాకు నచ్చదు. ఏం బావుంటుందలా?

జారుపైట అనే అందమైన ఊహని పిన్నులు పెట్టి గుచ్చడం తప్పుకదూ?

ఇంతా చేసి మేం వెళ్ళేది కరణంగారింట్లో శ్రావణ మంగళవారం పేరంటానికి.

'మాకు పప్పన్నం ఎప్పుడు పెట్టిస్తున్నావు?' పేరంటంలో అడిగింది కరణంగారి భార్య.

"దగ్గరలో మంచి ముహూర్తం చూసి చేసేస్తాం వదినా. అసలు మొన్న వైశాఖంలోనే చేసేద్దామనుకుంటే పడలేదు. ఈసారలా కాదు. వాడు కూడా అక్కడ హోటల్ తిండి పడక అవస్థపడుతున్నాడు" చెప్పింది అత్తయ్య.

మనసులో థాంక్స్ చెప్పుకున్నాను అత్తయ్యకి.

నా చిన్నప్పుడు అమ్మా నాన్న కారు ఏక్సిడెంట్‌లో పోతే అత్తయ్య మావయ్య దగ్గరే పెరిగాన్నేను.

బావ నేనూ క్షణం కూడా ఒకళ్ళని విడిచి ఒకళ్ళం ఉండి ఎరగం.

ఎలిమెంటరీ స్కూలులో ఇద్దరం ఒకే తరగతి హైస్కూలులో ఒకేఫారం, ఒకే సెక్షను. తన హోంవర్కు అంతా నేనే చేసిపెట్టే దానిని.

మా ఊళ్ళో కాలేజీ లేదు. అందుకని నా కాలేజి చదువు సాగలేదు.

చదువయిపోగానే బావకి ఓ ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం అయింది. నెల్లో ఒకటి రెండు సార్లయినా వచ్చి చూసి వెడుతుంటాడు తను.

పేరంటాన్నించి వచ్చేక పెళ్ళి విషయమై మావయ్యని నిలేసిందత్తయ్య.

"ఇది మరీ బావుందే. అక్కడికి నేనేదో వాయిదాలు వేస్తున్నట్టు చెబుతున్నావు."

"అయితే వెంటనే వాణ్ని బయలు దేరి రమ్మని రాయండి"

"అలాగే పంతులుగారిక్కూడా కబురు పెడతాను సరేనా"

"ఇక ఆ పనిమీదే ఉండండి. నువ్వు రావే."

మొదట్నుంచీ అత్తయ్యకి నేనంటే చెప్పలేనంత ఇష్టం. మేనకోడలిలా చూసుకోలేదు నన్ను తను. కన్న కూతురికన్నా ఎక్కువగా ఆదరించింది. కొంచెం పక్కలు వెచ్చబడితే నిద్రాహారాలు మానేసి నా పక్కనే కూచుని సేవలు చేసేది. పెళ్ళి చేసుకుని నేను వెళ్ళిపోతే పాపం అత్తయ్య బెంగటిల్లి పోతుంది అనిపిస్తుంది నాకు. పోనీ అత్తయ్యా, మావయ్యకూడా మాతోపాటు వచ్చెయ్యమ్మకూడదూ. ఊహూ, మావయ్య ఆ ఊరు విడిచి కదిలేది లేదంటాడు. టెలిగ్రాం చూసుకుని రెండో నాటికి వచ్చేసాడు బావ. సంగతి చెబితే, "అలాగే కానీ" అన్నాడు ఓ కేనా అన్నట్టు నావైపు చూసి. కళ్ళతోనే దట్స్‌గుడ్ అని చెప్పాన్నేను. ఆనక మావయ్య పంచాయతీ ఆఫీసుదాకా వెళ్ళొస్తానని వెళ్ళాడు. అత్తయ్య దగ్గరుండే పని మనిషితో ఏదో చేయిస్తోంది. బావ నేనూ మిగిలేం అక్కడ.

"అదోలా ఉన్నావేంటి లక్ష్మీ కోపం వచ్చిందా నామీద"

"అబ్బే మామూలుగానే ఉన్నానే. నువ్వేంటి బావా అంత నల్లబడ్డావు."

"ఇదివరకు నేను మహా తెల్లగా ఉన్నట్టు. అవునూ, నీ కోసం నేను ఏం తెచ్చానో చెప్పుకో."

"నువ్వేం తెచ్చినా నాకు ఇష్టమైందే తెస్తావని తెలుసు కాని చెప్పు బావ అదేంటో" గోముగా అడిగాను.

బావ సూట్ కేస్ తెరిచి పేకట్ తీసి "లోపలి కెళ్ళి చూడు లోపలేం ఉందో" అన్నాడు.

"ఏమిటబ్బా ఇది."

"చెప్పకూడదమ్మా. చూసుకోవాలంతే"

తీరా చూస్తే అది బ్రా.

"ఏమిటి బావా ఇది"

"దాన్ని బ్రా సెమర్ అంటారు కాని వేసుకు చూడు."

"ఛీ పాడు"




''అదేం కుదరదమ్మా. వేసుకోవల్సిందే''

''తరవాత వేసుకుంటాలే బాబూ''

''హూ...ఇప్పుడే.''

''అత్తయ్యొస్తుంది బావా, చెబితే వినవు''

''ఐ డోంట్ కేర్.''

''గొప్పే కాని ఆ తలుపులు వేసి నువ్వు బైటి కెళ్ళు''

''వేళ్ళ సందుల్లోంచి దొంగచూపులు చూడ కూడదేం''

''అలాగే.''

పైట తీసి జాకెట్ విప్పేసాను. బిగుతుగా పట్టేసినట్టున్న బ్రా తీసేసి బావ తెచ్చింది వేతులకి తొడుకున్నాను. బ్రా హుక్స్ పెట్టుకుని భుజం మీద మడత పడ్డ స్ట్రాప్‌ సరిచేసుకున్నాను.

ఆశ్చర్యం. బావ తెచ్చిన బ్రా నాకు సరిగ్గా సరిపోయింది.

అద్దినట్టుంటూరే అలా!

ఎక్కడా వొత్తినట్టూ లేదు, వదులుగానూ అనిపించలేదు. కరెక్టు సైజు.

బావ వేళ్ళ సందుల్లోంచి చూస్తున్నాడని తెలుసు.

చూస్తే చూస్నే. నా బావేగా. కాబోయే 'మా ఆయనే'గా జాకెట్ వేసుకుని పైట వేసుకుని...

''ఇక దొంగ చూపులు చాలుగాని వేతులు తీసెయ్యి బావా'' అన్నాను.

''వేసుకున్నావా?''

''అయ్యో... ఏం చూడలేదమ్మా పిల్లాడు. ఎంత అమాయకంగా అడుగుతున్నాడో అన్నీ చూసేసి.''

''ఎనీహౌ... థాంక్యు''

''అవును బావా! నా సైజు నీకు ఇంత కరెక్టుగా ఎలా తెలుసు.''

''చెప్పనా?''

''ఊ...''

''అమ్మ పుట్టిల్లు మేనమామకి తెలీదా?''

ముందు అర్థం కాలేదు నాకు. అర్థమయ్యేక చచ్చేంత సిగ్గేసింది.

అ... యూ ఆర్ కరెక్ట్. బావ ఉద్దేశం అచ్చంగా అదే. ●

## ఎవరు?

''హలో!... శంకర్రావు గారా? మీ భార్యని కిడ్నాప్ వేశాం. పది వేలు ఇస్తేగాని వదలం.''

''కొద్దిగా ఆవిడని పేరు అడిగి చెబుదురూ. .. ఎవ్వో ఆవిడో తెలియాలిగా...''

''... ...''

— సాయిగంగాధర్ వామర్తి, విజయవాడ.